క్లుప్తంగా

ఘనంగా విద్యార్థులకు వీడ్కోలు



కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీనియర్ విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. సీనియర్ విద్యార్థులు ఆడి, పాడారు. డిగ్రీలో తమకు ఎదురైన అనుభవాలు, అనుభూతులను పంచుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్ మాట్లాడారు. డిగ్రీ తర్వాత తాము ఎంచుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఏఐకేఎస్ ఆవిర్భావ వేడుకలు

కొల్లాపూర్: ఆల్‌ఇండియా కిసాన్‌సభ ఆవిర్భావ వేడుకలను శుక్రవారం నియోజకవర్గ తెలంగాణ రైతు సంఘం నాయకులు నిర్వహించారు. పట్టణంలోని రాజబంగ్లా ఎదుట ఏఐకేఎస్ జెండాను రైతుసంఘం మండల కార్యదర్శి బూర్గం బాలపీరు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం, వారి హక్కుల పరిరక్షణ కోసం ఏఐకేఎస్ దేశవ్యాప్తంగా పోరాటం చేస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు శివశంకర్, నాగశేషయ్య, పురేందర్, సలీం, రాజు తదితరులు ఉన్నారు.

భీమ్ దీక్ష సభను విజయవంతం చేయాలి

తెలకపల్లి: మండల కేంద్రంలో భీం దీక్ష ముగింపు సభను విజయవంతం చేయాలని స్వేరోస్ జిల్లా కార్యదర్శి శివశంకర్ కోరారు. బుధవారం మండలంలోని ఆలేరు భీమ్ దీక్ష వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 13న తలకొండపల్లిలో ముగింపు సభ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, తిరుపతి, ప్రవీన్, వినోద్ పాల్గొన్నారు.

పంటల పరిశీలన

తాడూరు: మండలంలోని పాపగల్‌లో గురువారం కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన పంటలను శుక్రవారం వ్యవసాయ అధికారి సందీప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు. నష్ట పోయిన పంట వివరాలను నమోదు చేసుకున్నారు. రైతులతో మాట్లాడి పంటనష్టాన్ని అంచనా వేశారు. ప్రాథమికంగా అంచనా వేసి తర్వాత విస్తీర్ణం తెలియజేయాలని సూచించారు. ఆయన వెంట ఏఈఓ ప్రియాంక ఉన్నారు.

కస్తూర్బాగాంధీ ఆశయాలు సాధిద్దాం

కందనూలు: కస్తూర్బాగాంధీ ఆశయాలు సాధిద్దామని సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సైన్స్ డిగ్రీ కళాశాలలో కస్తూర్బాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో మహాత్మాగాంధీతో పాటు కస్తూర్బాగాంధీ కూడా కీలకపాత్ర పోషించారని, బ్రిటీష్ పాలనలో నిర్బంధాలను ధైర్యంగా ఎదుర్కొని మహిళలకు ఆదర్శంగా నిలిచారని, ఆమె త్యాగాలు, ఆదర్శాలు మార్గదర్శకమన్నారు. స్త్రీసాధికారతకు ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి



వెల్దండ: గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీమతి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పోషక మాస సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు సక్రమంగా పోషకాహారం తీసుకుంటే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. చిరుధాన్యాలతో కూడిన పదార్థాలను తీసుకోవాలన్నారు. అనంతరం బాలామృతం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మాసమ్మ, మేర్లిన్, శివలీల, ఆశాకార్యకర్తలు, ఏఎన్‌ఎంలు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

తిమ్మాజిపేట: మండలంలోని చేగుంటలో శుక్రవారం వధువు కుటుంబ సభ్యులకు ఎంఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సురేందర్‌రెడ్డి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి చెందిన వార్ల నాగమ్మ కూతురు నీలమ్మ వివాహం సందర్భంగా ఆర్థికసమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. దీంతో బాధిత కుటుంబానికి ఆయన నగదు అందజేశారు. ట్రస్టు సభ్యులు గడ్డం చెన్నయ్య, గోసుల శ్రీశైలం, బాలకృష్ణారెడ్డి, నరసింహ, రవి, వెంకటయ్య, గంగాపురి పాల్గొన్నారు.





కొల్లాపూర్‌లో పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



వెల్దండలో నివాళులర్పిస్తున్న నాయకులు



ఈగలపెంట జెన్‌కో శక్తి సదన్ వద్ద

జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి, చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

■ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డా. రఘు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలో బీసీ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాలు నాయకులు హాజరయ్యారు. ఆర్ఎంఓ డాక్టర్ రవిశంకర్ నాయక్, వైద్యులు అజీమ్, ప్రశాంత్, అధికారులు ఉన్నారు. శ్రీపురం రోడ్డులో గల ఆర్ట్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ కృష్ణయ్య పాల్గొన్నారు.

■ తిమ్మాజిపేట మండల కేంద్రంలో పూలే విగ్రహానికి ప్రజాసంఘాల, పార్టీల, కుల సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు.

■ బిజినేపల్లి మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాలర్పించారు. లట్టుపల్లి, వెల్గొండ, శాయిన్‌పల్లి, మంగనూర్ తదితర గ్రామాల్లో ఆయన పూలే జయంతి నిర్వహించారు.

■ కోడేరు మండల కేంద్రంతో పాటు జనుంపల్లి, తీగలపల్లి, పస్పుల తదితర గ్రామాల్లో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఆది సోమనాథ్, మిద్దె కృష్ణయ్య, నాగశేషయ్య, లాలయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

■ కల్వకుర్తిలో నిర్వహించిన వేడుకలలో బీజేపీ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు నరేష్ గౌడ్, రాంభూపాల్ రెడ్డి, బాబీదేవ్, శేఖర్ రెడ్డి, రాజశేఖర్, సురేష్ గౌడ్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన వేడుకల్లో మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ పాల్గొని మాట్లాడారు. ప్రజాభవన్ ఎదుట ఫ్రూలే విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

■ ఈగలపెంటలోని టీజీ జెన్‌కో శక్తి సదన్ కార్యాలయం వద్ద భూగర్భ కేంద్రం సీఈ రామసుబ్బారెడ్డి, ఇంజినీర్లు, ఉద్యోగులు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎస్ఈ(ఓఅండ్ఎం) ఆదినారాయణ, ఎస్ఈ(సివిల్)రవీంద్రకుమార్, ఈఈలు.రవీంద్ర, రమేష్, మురళీధర్, లక్ష్మీనాయక్, ఏఈలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

■ బల్మూర్ మండల కేంద్రంలో పూలే జయంతి వేడుకల్లో తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీఓ రాఘవులు, మాజీ ఎంపీటీసీ ఖదీర్, సీపీఎం మండల కార్యదర్శి శంకర్‌నాయక్, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

■ చారకొండ మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ , ఏపీఓ లక్ష్మయ్య, కార్యదర్శులు హాజరయ్యారు.



నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైద్య సిబ్బంది

■ ఉప్పునుంతలతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.

■ కొల్లాపూర్ పట్టణంలో పూలే విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు పాల్గొన్నారు.

■ తాడూరు మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో పూలే చిత్రపటానికి పంచాయతీ కార్యదర్శి, కార్మిక సంఘం నాయకులు కాశన్న, వెంకటస్వామి, శంకర్ పూలమాల వేసి నివాళులర్పించారు.

■ పూలే ఆశయాలు కొనసాగిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్‌శ్రీనివాసులు, కేవీపీఎస్ జిల్లా అంతటి కాశన్న అన్నారు. తెలకపల్లిలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.

■ వంగూరు మండలంలో పూలే జయంతిని ఆయా ప్రజాసంఘాలు, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ లింగాల మండలంలోని అంబట్‌పల్లిలో పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. సీపీఐ, కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

■ వెల్దండ మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం, ఆయా పార్టీల ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నూకం వెంకటయ్యముదిరాజ్, జిల్లా డైరెక్టర్ క్యాసారపు వెంకటయ్య, నాయకులు పాల్గొన్నారు.



ఉప్పునుంతలలో నివాళులర్పిస్తున్న నాయకులు



కొల్లాపూర్‌లో పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి



లింగాల మండలం అంబట్‌పల్లిలలో..



నాగర్‌కర్నూల్‌లో బీసీ సంఘం ఆధ్వర్యంలో..



బల్మూర్‌లో సీపీఎం కార్యాలయం ఎదుట ..



కల్వకుర్తిలో నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్



చారకొండలో..



తిమ్మాజిపేటలో



బిజినేపల్లిలో..



కోడేరులో ..



కల్వకుర్తిలో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

సమస్యలు పరిష్కరించాలని రిలే నిరాహార దీక్ష

నాగర్‌కర్నూల్ రూరల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని బొందలపల్లిలో సీపీఎం ఆధ్వర్యంలో గ్రామస్తులు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితవాడల్లో సమస్యలు పేరుకుపోయాయన్నారు. ప్రభుత్వం సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి సురేష్, సుభాష్, శివశంకర్, మల్లేష్, వెంకటయ్య, బాలస్వామి, కృష్ణయ్య, మధు, శ్రీనివాసులు, పాదిల రాములు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మన్ననూర్: అమ్రాబాద్ ఫీడర్‌లో పరిధిలో విద్యుత్ సరఫరాలో శనివారం అంతరాయం ఏర్పడుతుందని శుక్రవారం ఏఈ రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్రాబాద్, పదర మండలాలకు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్‌సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

డీఈఓకు వినతి

బిజినేపల్లి: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం మండలంలోని విద్యా సమస్యలపై డీఈఓ రమేష్‌ను తపస్ జిల్లా అధ్యక్షుడు దెంది రాజారెడ్డి కలిసి విన్నవించారు. గిరిజన విద్యార్థులు ఉచిత విద్య అందకుండా ప్రణాళికాబద్ధంగా పాఠశాలను మూసివేయడం సరికాదన్నారు. సంఘాల నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం పాఠశాలలను మూసివేయడంపై పునరాలోచించాలని కోరారు.

వైభవంగా పుష్పరథ యాత్ర



లింగాల: మండల కేంద్రంలోని కోదండరామాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి చిన్న తేరు(పుష్ప రథం) కన్నుల పండుగగా కొనసాగింది. రథాన్ని పూలు, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి సీతారామ సమేత లక్ష్మణ ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రధాన అర్చకులు రామాచారి వేద మంత్రోచ్ఛరణ మధ్య ప్రధాన వీధుల గుండా బ్యాండ్, మేళాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పూజారి భాస్కర్, సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బలమైన శక్తిగా బీజేపీ



మన్ననూర్: రాష్ట్రంలో బలమైన రాజకీయ శక్తిగా బీజేపీ ఎదుగుతోందని నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ కార్యదర్శి కుందేల సైదులు పేర్కొన్నారు. శుక్రవారం అమ్రాబాద్ మండల కేంద్రంలోని ఎంకే ఫంక్షన్ హాల్‌లో అమ్రాబాద్ మండల అధ్యక్షుడు గోలి రాజు అధ్యక్షతన పార్టీ క్రియాశీలక సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో రెండో బలమైశక్తిగా బీజేపీ ఉందన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మెజార్టీ స్థానాలు గెలుపొందే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పదర మండల అధ్యక్షుడు కొయ్యల మల్లేష్, శ్రీనివాస్, చంద్రగౌడ్, చంద్రయ్య, పరమేష్, శ్రీనివాస్‌గౌడ్, మహేష్, పరమేష్, శివ, అభిరాం పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

కొల్లాపూర్: ప్రోటోకాల్‌కు విరుద్ధంగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ నాయకులు ఆర్డీఓ భన్సీలాల్‌కు వినతిపత్రం అందజేశారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎటువంటి ప్రోటోకాల్ పదవులు లేని వారు ప్రారంభిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో నాయకులు సాయికృష్ణగౌడ్, కేతూరి నారాయణ, శేఖర్‌గౌడ్, కాడం శ్రీనివాస్, కల్పనా రెడ్డి, జగపతిరావు, శ్రీరాంయాదవ్ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధన

చారకొండ: ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధన అందుతుందని డీఈఓ రమేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్ తనిఖీ చేసి, పాఠశాల విద్యార్థులు వార్షిక పరీక్షలను ఆయన పరిశీలించారు. అనంతరం సిరసనగండ్ల సీతారామచంద్రాస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎంఈఓ రూన్సీరాణి, జీహెచ్ఎం భగవాన్ రెడ్డి, జిల్లా పాఠ్యపుస్తకాల మేనేజర్ నరసింహ, ఉపాధ్యాయులు, యాదగిరి, కమాలాకర్ రావు, తదితరులు ఉన్నారు.



రాజీవ్ యువ వికాసం సద్వినియోగం చేసుకోవాలి

బిజినేపల్లి: రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కథలప్ప అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, దరఖాస్తుదారులకు పథకంపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ ఏఈఓ జగదీష్ మాట్లాడుతూ అర్హులైన యువతీ, యువకులు దరఖాస్తు చేసుకున్న యూనిట్లు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని, ఆ యూనిట్లపై అధికారుల పర్యావేక్షణ ఉంటుందని వివరించారు.

వ్యక్తి అదృశ్యం: కేసు నమోదు

తిమ్మాజిపేట: వ్యక్తి అదృశ్యమైన ఘటనపై శుక్రవారం కేసు నమోదైంది. ఎస్ఐ నరేందర్ రెడ్డి వివరాల ప్రకారం మండలంలోని మరికల్ గ్రామానికి చెందిన చెర్నం వెంకటయ్య(60) 2న ఉదయం సైకిల్ రిపేర్ చేయించేందుకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఎంతకు తిరిగి రాకపోవడంతో గ్రామంలో, బంధువులలో ఇళ్లలో వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. అతని భార్య లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



బల్మూర్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ప్రిన్సిపాల్ పరంగి రవి అన్నారు. శుక్రవారం మండలంలోని రాంనగర్‌లో ఎన్ఎస్ఎస్ వేసవికాల శిబిరంలో ఐదవ రోజు విద్యార్థులకు యోగా ప్రాధాన్యత–వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వలంటీర్లతో కలిసి ఇంటింటికి తిరిగి యోగాతో కలిగే లాభాలను వివరించారు. రోడ్లకు ఇరువైపుల ఉన్న కంప చెట్లను తొలగించారు. కార్యక్రమంలో ప్రోగాం అధికారులు డా.వెంకటయ్య, జాన్‌బాబు, అధ్యాపకులు డా.కే.కృష్ణగోపాల్, గోపాల్, కిరణ్, కుమారు, మల్లయ్య, గాయత్రి, అధ్యాపకేతర సిబ్బంది నరసింహారావు, ప్రేమ్‌నాయక్, రేణుక, శివమ్మ, చాంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

వంగూరు: అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో శుక్రవారం వాలీబాల్ టోర్నమెంటును మాజీ ఎంపీటీసీ రమేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ గణేష్ ప్రారంభించారు. అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టోర్నమెంటులో ఆయా గ్రామాల జట్లు పాల్గొన్నాయి. గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి రూ.5 వేలు అందజేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

వివాదాస్పద స్థలం పరిశీలన



వెల్దండ: కొన్ని నెలల నుంచి గ్రామానికి చెందిన నీరటి పెద్దజంగయ్య, కొండపల్లి జంగయ్యల మధ్య ఉన్న స్థలం వివాదస్పదంగా మారింది. వారు ఒకరిపై మరోకరు ఫిర్యాదు చేసుకున్నారు. దీంతో మండలంలోని కొట్రలో వివాద స్థలాన్ని శుక్రవారం డీఎల్‌పీఓ నర్సిరెడ్డి సందర్శించి గ్రామస్తుల సమక్షంలో విచారణ చేపట్టారు. గతంలోనే కోర్టులో కేసు ఉందన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఎల్ఆర్ఎస్‌ను వేగవంతం చేయాలని సూచించారు. వేసవికాలంలో గ్రామంలో తాగునీరు సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. ఆయన ఎంపీఓ లక్ష్మణ్, కార్యదర్శి భాస్కర్, గ్రామ పెద్దలు ఉన్నారు.

పాఠశాల భూమిని ఆక్రమించుకుంటే చర్యలు

కొల్లాపూర్ రూరల్: పాఠశాల భూములను ఎవరు ఆక్రమించుకున్న చట్టపరమైన చర్యలు తప్పవని మండల విద్యాశాఖ అధికారి ఇమ్మాన్యుయేల్ అన్నారు. గురువారం మండలంలోని అమరగిరి ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పాఠశాలకు కేటాయించిన భూమి గురించి గ్రామస్తులతో ఆరా తీశారు. ఇంతకుముందు పాఠశాల ఉన్న కొంత భూమి అన్యాక్రాంతం అయ్యిందన్నారు. ఈ విషయాన్ని తహసీల్దార్, ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. భూమి ఆక్రమణపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని హెచ్ఎం సామ్యను ఆదేశించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

మన్ననూర్: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో (బాలికలు) 9వ తరగతి చదువుతున్న బి.నందిని జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రూపాదేవి శుక్రవారం విలేకరులకు తెలిపారు. బీహార్‌లో జరిగిన అండర్ –14 విభాగంలో జరిగిన కబడ్డీ పోటీలలో ప్రతిభ కనబరిచి బెహెరేన్ దేశంలో జరుగనున్న యూత్ ఏషియన్ కబడ్డీ పోటీలలో భారత జట్టు తరుపున నందిని పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు అభినందించినట్లు తెలిపారు.

సీతారామాంజనేయ స్వామి ఆలయంలో హోమాలు

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి దేవాలయం లో హనుమాన్ జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రెండో రోజు ఉదయం అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామికి రుద్రాభిషేకం, మంగళహారతి అనంతరం లక్ష్మీ హరిహర రుద్రహోమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఆంజనేయ స్వామికి అభిషేకాలు పూజలు చేశారు. హనుమాన్ చాలీసా పారాయణం పఠించారు. ఆలయ ఆవరణలో హోమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.

సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

పెంట్లవెల్లి: ప్రజా సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని సీపీఎం జిల్లా నాయకుడు ఈశ్వర్ విమర్శించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ జయసింహకు వినతిపత్రం ఇచ్చారు.

భక్తిశ్రద్ధలతో ఇరుముడి



వెల్దండ: మండలంలోని గాన్‌గట్టుతండాలో శుక్రవారం వేకటేశ్వర స్వామి దేవాలయంలో స్వాములు ఇరుముడి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు వేంకటేశ్వరస్వామి మాల దీక్షలు చేపట్టారు. దీక్ష పూర్తి కావడంతో ఇరుముడులతో చింతలకుంట వేంకటేశ్వర స్వామి ఆలయానికి బయలుదేరారు. కార్యక్రమంలో స్వాములు తరుణ్, అంజు, సరియ, రవి, లక్ష్మణ్, పండు, లోక్య, వావిళ్ల వెంకటయ్యయాదవ్, జైపాల్‌నాయక్, రమేష్, మురళి, రాజు ఉన్నారు.